


ఎండ మండి పోతూంది. వాయుదేవుడు ఒళ్ళో నిప్పులు పోసుకుని ఊరేగుతున్నాడు. సాదాల పీల్చి నొక్కి తమ గొంతుకల్ని తడుపుకుంటున్నారు జనం. కొడుతున్న గాలుపుకి తట్టుకోలేక తలుపులు బిడాయించుకున్నారు.

మంటలు! మంటలు! మంటలు!

వాలమ్మో! ఏ రయ్యో!

కేకలు... శోకాలు!

పక్కన ఇళ్ళు కాలిపోతున్నాయని ఫైర్‌ఆఫీసుకి ఫోన్ చేయాలంటే, చిల్లరుంటేనే చెయ్యమన్నాడు చిల్లరకొట్టు వెంకట్రామయ్య.

గుడిసెలు ఎలా అంటుకున్నాయ్?

ఎవడైనా అంటించాడా?

అంటిస్తే అంటించిన వాడి దే కులం?

గుడిసెల్లో ఉన్న వాళ్ళ దే కులం?

ఫైర్ స్టేషన్ ఇన్ చార్జ్ వారి దే కులం?

అందులో పని చేసే ఎక్కువ మందిది ఏ కులం?

ఇప్పుడు మంటలు ఆర్పడానికి ఏమాత్రం ప్రయత్నించకపోయినా రేప్పొద్దున్న పూరికి, జిల్లాకి, లేక రాష్ట్రానికి, వీలుంటే దేశానికి 'కులం నిప్పు'పెట్టడామని ఆత్రతతో ఆడుగుతున్నారు కులంతో కుళ్ళిన జనం!

మంటలు ఇంకా ఆకాశాన్ని అంటుకోడానికి ప్రయత్నం చేస్తున్నాయి. మంటల్లో చిక్కుబడి పోయిన వాళ్ళు వేస్తున్న కేకలు హృదయ విదారకంగా ఉన్నాయి. సామాన్యమైన సామాన్ల కోసం కొందరు ప్రాణాలు బలి చేయడానికి సిద్ధమవుతుంటే, ఉన్నదంతా విడిచిపెట్టి, బతుకుజీవుడా అని కొందరు గుడిసెల్లోంచి బయట పడుతున్నారు.

ఎందుకో చట్టాలు గొప్ప వాడిని ముట్టుకోలేనట్టు గానే నిప్పు కూడా గొప్ప వా డింటిని ముట్టుకోవడం లేదు. కాని ఆ ఇంటిని అంత గటి గా కట్టిన కూలివాళ్ళ పాకల్ని చుట్టేస్తుంది. గుడిసెల్లో మనుషు లంటే పోలీసోడు ఎంత మక్కువ పడతాడో గుడిసెలంటేనూ మంట అంత మక్కువ పడుతున్నాయి! అంతవరకూ ఉక్క బోసి చూస్తూ ఆ పూళ్ళోవాళ్ళు ఎంత పిలిచినా పలకని వాయుదేవుడు అగ్నిదేవుడు పిలిచిన వెంటనే పరుగెత్తు కొచ్చాడు. ఇద్దరికీ ఎంతైనా "దేవుళ్ళ కులం" అని మళ్ళీ కుళ్ళిపోయారు 'కులం జనం'. ఒకరి సాయంతో మరొకరు పైకెళ్ళి పోవాలన్న దురుద్దేశంతో, ఒకరి కొకరు గాలి కొట్టుకుంటున్న రాజకీయ నాయకుల్లా, అహా— అభినవ కవుల్లా ఇద్దరు దేవుళ్ళూ పోటీలు పడి ఒకరి నొకరు ఆకాశాని కెత్తేసుకుంటున్నారు. తోడుదొంగల్లా ఇద్దరూ పేదవాళ్ళ ఇళ్ళను కొల్లగొడుతున్నారు.

బకెట్ల తోటీ, బిందెల తోటీ నీళ్ళు పోస్తూ, పూనకం పూనిన ఇద్దరి స్వాముల్ని శాంతింప చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు పొరుగైన జనం.

అయినా అరగంటలో అంతా అయిపోయింది.

ఇంకో వూళ్ళో మోతుబరి గొడ్లపాక అంటుకున్నదేమోనని అక్కడికి వెళ్ళి అనుమానం తీర్చుకొచ్చిన ఫైర్ ఇంజన్లు, గుడిసెలన్నీ బూడిదైన తరవాత వచ్చాయి. హీరోల ప్రతాపం చూపడాని కన్నట్టు, తెలుగు సినిమాలో ఆఖర్న వచ్చి, గ్రూపు ఫోటోలో నిల్చునే ఎర్రటోపీల్లా న్నాయి ఫైర్ ఇంజన్లు! అంతటి ఆలస్యానికి మరో ముఖ్య కారణం కూడా ఉంది. పూరిళ్ళు పల్లెటూళ్ళలోనే ఎక్కువ ఉన్నా, అగ్నిమాపక దళంవారు పట్టణాల్లో నేఉంటారు. ఎక్కడ పని తక్కువో అక్కడే ఎక్కువ మందిని నియమించడం మనకు మామూలే!

కాలిపోయిన ఆ పేటలో అందరూ కష జీవులే. కాలిపోయిన తప్పేలాలు, చెంబులు, అల్యూమినియం గిన్నెలు ఆ పేటలోని వాళ్ళ బతుకుల్లా వంకర్లు పోయాయి. కంగారులో అందరూ ఏకమై సామాను ఒకచోట చేర్చిన వాళ్ళు మంట లారి పోయిన తరవాత గిన్నెల కోసం గలాటా ప్రారంభించారు. ముందు ప్రాణాలు దక్కితే చాలనన్న వాళ్ళు ఇప్పుడు ఉన్నదంతా పోయిన తరవాత ప్రాణాలెందుకంటున్నారు.

"నీ గుడిసె కాలిపోను, నీ గుడిసె కాలిపోను గుడిసేటిదాన ..." అని రోజూ దీవించుకునే ఆడామె, మైడమ్మ లెందరో పక్క పక్కన కూలొచ్చిని ఒకరినొకరు ఓదార్చుకుంటున్నారు.

కాలిపోయిన కొంపను చూసి ఏడుంటే బాగుంటుందని నోళ్ళు చప్పరిస్తున్నారు, వింత చూడటానికి వచ్చిన కొందరు కుర్రాళ్ళు. కాలిపోయిన కొంపకు వాళ్ళు వచ్చి కొన్ని సహాయమవుతున్నాయి. హడావుడిలో వెల్లా వెదికైన సామాన్లను ఒడుపుగాపట్టుకుని పోదామని వచ్చిన వారి పనే అయుంటుందని వేరే చెప్ప నక్కర్లేదు. అంటరాని వాళ్ళు ఎలా అంటుకుపోయారో సారంసు చే చూసి, అలా కాలవలో మునిగి వెళ్దామని వచ్చారు కొందరు పెద్దలు.

ఆ పేటకు అంతకుముందా మొండి చేయి చూపిన నాయకుడు పేటలో మొండి గోడలు చూసి గుండె పగిలేలా ఏడుస్తున్నాడు. మిగిలిన పాకల పునాదుల మీద తన ఎన్నికల పునాది వేసుకుంటున్నాడు.

"కష్ట జీవుల్లారా!

మీ కొచ్చిన కష్టాన్ని చూసి నా కడుపు తరుక్కుపోతోంది. ఆకలి మంటలలో రోజూ మీరు సహించుకు పోతుంటే ఈ రోజు మీ గుడిసెలు దగ్ధమైపోయాయి. ఏం చేస్తాం? కర్మఫలం అనుభవించక తప్పదు. మీరు నా పార్టీకి కిందటి ఎన్నికల్లో ఓట్లు వేసి ఉంటే ఆన తీ రోజు అగ్నిప్రమాదం

ఈ పేటలో జరిగి ఉండేది కాదు. ఇంతకీ నే చెప్పొచ్చే దేమిటంటే, వచ్చే పంచాయతీ ఎన్నికల్లో నా పార్టీకే వోటువేసి పాప పరిహారం చేసుకోండి. లేదా రేపొద్దున్న సముద్రం పాలౌద్దు. మళ్ళీ గాలివాన రావచ్చు. వచ్చే ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే మా సన్యాసుల దగ్గర్నుంచి తావీదులు పట్టుకొచ్చి తలొకటి మీకు అందరికీ ఫ్రీగా ఇస్తాను. నిప్పు అసలు అంటుకోని ఇటుకలతో పక్కా ఇళ్ళు కట్టిస్తా" అని మాటలతో కోటలు కట్టేస్తున్నాడు నాయకుడు!

* * *

ఆ సందులో పెళ్ళి పందిరి ముందు టాక్సీ ఆగింది. అందులోంచి హడావుడిగా రామమూర్తి, మిత్రుడు శ్రీనివాసరావు దిగారు. పెళ్ళి జరిపించాలే పక్కవూరు వెళ్ళి వారికి వస్తుండగా దార్లో తెల్సిందా వార్త. ఎంత వేగంగా నడిపించినా టాక్సీ విమానం కాలేదు. రామమూర్తికి ఎవరో చెప్పారు 'మీ ఇల్లే అంటుకు పోయిం'దని. తీరా వచ్చి చూస్తే తన డాబాకు దగ్గరగా ఉన్న కురిసి పేట అంటుకుంది. కానీ తనింటి ముందున్న కూతురి పెళ్ళి పందిరి మాత్రం చెక్కు చెదరలేదు.

సర్వస్వం పోగొట్టుకుని రోడ్డు మీద పడ్డ ఆ నిర్భాగ్యుల్ని చూసి ఆయన కడుపు తరుక్కుపోయింది. 'పంటమ్మ' గుడిలో తల దాచుకున్న వాళ్ళ దగ్గరికి కూడా వెళ్ళి ఓదార్చాడు. చాల మందిని వెంటబెట్టుకుని ఇంటికి తీసుకొచ్చి, పెళ్ళివారికని చేసిన వంటకాలతో పెళ్ళి పందిట్లోనే భోజనాలు ఏర్పాటు చేయించాడు. ఆ పందిట్లో పట్టకపోతే డాబా మీద కూడా విస్తళ్ళు వేయించాడు. శ్రీనివాసరావు మాస్టారు అయన డ్యూటీ మీద ఆయన వెళ్ళారు.

■ ■ ■

పెళ్ళిపందిట్లో భోజనానికి కూర్చున్న వాళ్ళని చూసి భూషణం గారికి ఒళ్ళు, జెర్రులు ఒంటిమీద పాకినట్టయింది. చుట్టే కొట్టుకుపోయిన బట్టలు, ఏడుపుగొట్టు మొహాలు... సెంటు పూసుకొచ్చినా ఆయన పందిట్లోని చెమట కంపు భరించలేకున్నారు. డాబామీద కూడా అలగా జనం పెడబొబ్బలు... కేకలు.

అలగా అన్నం తింటున్న ఆ కూలి జనాన్ని చూసి ఆయన డోక్కోబోయారు. వెనక్కి తిరిగి చూశారు. వెక్కిరిస్తున్నట్టుగా చూస్తున్నారు తనలాంటి బంధువులూ, స్నేహితులూ. ఆయనకు తల కొట్టేసినట్టు అయింది. ఎంత అవమానం?

అసలు తనంతటి వాడు వియ్యంకుడు కావటం రామమూర్తి, ఆయన కుటుంబం పూర్వ జన్మలో చేసుకున్న పుణ్యమే కారణమని భూషణంకి గట్టి నమ్మకం. అసలీ రోజున పెళ్ళి పూరేగింపు కాదను కోండి. మామూలుగా ఆయన • ముందు నడుస్తుంటే పది మందైనా వెనక ఉంటే బాగుంటుందని అనుకుంటూ ఉంటారు. అలా అని భూషణంగారు రాజకీయ నాయకుడని మీరనుకుంటే, ఆ పొరపాటు ఆయనది కాదు. కొని తెచ్చుకున్న కిరాయి జనంతో వూరేగింపు జరుపుకుంటే ఈ రోజుల్లో ఎంత ఖర్చవుతుందో పెట్టుబడి పెట్టే ఆయనకు తెలియనిది కాదు. అందుకే ఆయన ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి దిగిచేతులు కాల్చుకోవడం కంటే పరోక్షంగా ఉంటూ, అటు ప్రతిపక్షాన్ని ప్రేరేపించి, ఇటు అధికార పక్షాన్ని ఆశ్రయించి పనులు జరుపుకోవడం ఆయనకు కొట్టిన పిండి. వ్యాపారంలో డబ్బు పెట్టి అడ్డమైన డిపార్ట్‌మెంట్ వాళ్ళకూ జడవటం కంటే, నల్ల ధనాన్ని 'పార్టీ ఫండు'కి జమ కట్టి భగవంతుడికికూడా జడవటం మానేశాడు. బహిరంగంగా తాగి, బహిరంగ సభలకు వెళ్ళితే భంగపడి పోతామన్న భయ ముండటం వల్ల, పెద్ద పెద్ద దేశ నాయకులు ఆయన భవనం నుంచే 'తెలుపు', 'నలుపు' గుర్రాల మీద మీటింగ్ లకు వెళ్ళుతుంటారని ప్రతీతి. లైసెన్సులు, కంట్రాక్టులు, ఉద్యోగాలు, చివరకు పరీక్షా పత్రాల 'అమ్మకపు ధరల పట్టిక' భూషణం దగ్గరే దొరుకుతుంది. మంత్రులకు ఈ పూజారి ద్వారానే నైవేద్యం పెట్టిస్తున్నారు బతక నేర్చిన వాళ్ళు.

అంతటి భూషణంగారు ఆ అలగా జనాన్ని చూసి మళ్ళీ ఒకసారి 'ఛీ ఛీ' అనుకుంటుండగా రామమూర్తి వచ్చాడు. "భోజనానికి కూర్చుంది బావగారి బంధువు లనుకుంటాను." అక్కసంతా ఒక్కసారి వెళ్ళగక్కాడు భూషణం.

"బావగారూ, గంట క్రితమే వీళ్ళ ఇళ్ళన్నీ కాలిపోయాయి. తిండీ తిప్పలూ లేక రోడ్డు మీద నిలబడ్డారు."

"వూరుకోండి మూర్తిగారూ. మీది మరీ విడ్డూరం. అందుకని మగ పెళ్ళివార్ని రోడ్డు మీద నిలబెట్టి అడుక్కునే వెధవలకు కూడు పెడతార టండీ? చూడండి, నాది బెజవాడ. ఎండా కాలంలో పూట కో పేట కాలిపోయిందని, గంట కొకడు లారీ కింద పడ్డాడని కబురు వింటేనే కానీ తిన్న అన్నం అరగదు" అన్నారు భూషణం బావమర్ది శ్రీవైకుంటంగారు.

డ్యూటీ మీద వెళ్ళిన శ్రీనివాసరావు మాస్టారు తిరిగొచ్చారు. పుష్కరాల వంకతో పుష్కలంగా పెళ్ళిళ్ళు జరుగుతున్న ఆ వూళ్ళో పందిరి వేసిన ప్రతి గడప తొక్కి, దొరికినవి మూడు రిక్షాల్లో తీసుకొచ్చారు అన్నం, కూరలు, విస్తళ్ళు.

"వీడు శ్రీనివాసరావు. నా స్నేహితుడు—పెళ్ళి చూపుల నాడు లేడు" అని పరిచయం చేశాడు వియ్యంకుడికి మిత్రుణ్ణి.

"రండి, రండి. మీ ఫ్రెండు పాపం, మీ కోసమే ఎదురు చూస్తున్నట్టున్నారు. సమయానికి పట్టు కొచ్చారు. ఎంతేమిటి కమిషన్" అని మాస్టార్ని పలకరించి, "భూషణం బావా. ఈ జిల్లాకి ఇంత పెద్దమనిషివి కదా? 'మూడా కబళం' మాస్టారు గురించి తెలియదూ? బతక నేర్చిన బడిపంతులయ్యా వీరు. ఆర్నెల్ల కోసారి జీతం తీసుకొని సర్వీసులో ఉన్నప్పుడు ఈయన కడుపు నిండా తిన్నాడో లేదో తెలియదు. కాని రిటైరైన తరవాత కూడుకి లోటు లేదనుకో. పంది రేసి పాటలు పెట్టు. మిగిలి పోయిన అన్నాన్ని మూటలు కట్టుకోవ డానికి ఈ పోతు పేరంటాలు పిలవకుండానే తయారు. అన్నట్టు, ఎలా సాగుతూంది మీ అన్నం వ్యాపారం, మాస్టారూ?" అని ఎగతాళిగా అడిగాడు వైకుంటం, శ్రీనివాసరావుగార్ని.

"అక్కడక్కడ అడుక్కు తెచ్చుకోవడం దేనికి? అసలు ముందుగా మేము భోజనాలు పెట్టలేమని


(లైసెన్సు అక్కరలేదు)

బరువైన లోహంతో చేయబడినది. దొంగల వన్య మృగముల ప్రమాదంనుండి మిమ్ము రక్షించును. మీ మిమ్ము గౌరవింటను, భయంకరమైన శబ్దమును వెలువరించును.




ఫోల్డింగ్ 50 రవ్వల హెవీడ్యూటీ ఆటోమాటిక్ మేజర్ ఖరీదు రు. 59-50. పోస్టేజి, ప్యాకింగ్ ఛార్జీలు రు. 8-50. 250 రవ్వలు, లెదర్ కేసు ఉచితం. అదనపు రవ్వలు నూరు రు 5—00. మీ ఆర్డరుతో రు. 5-00 అడ్వాన్సుగా పంపండి.

**Supreme Gun House (APV)**
**Jaiganj, Aligarh-30**

అరబ్బు దేశాలలో ఉద్యోగం

ఇప్పుడు అరబ్బు దేశాలు, ఇరాన్‌లలో ఉద్యోగం సంపాదించటం చాల సులభం. ఎవ్వరికీ డబ్బు చెల్లించకండి. సరాసరి దరఖాస్తు చెయ్యండి. **ఫారిన్ ఎంప్లాయ్‌మెంట్ గైడ్** విలువైన భోగట్టాను. 800ల పైబడిన విదేశీ కంపెనీల అడ్రసులను కలిగిఉంది. గైడ్‌ను పోస్టుద్వారా పొందటానికి రు. 19/- లు ఎం. ఓ. ద్వారా పంపండి. వి. పి. పి. పంపబడదు

**FOREIGN EMPLOYMENT GUIDES**
Chatta Shaikh Mangloo
(Opp. Jamal Press) Jama Masjid,
Delhi-110006 (AP)

ఎలాంటి
అజీర్ణమైనా
మంత్రించినట్లే
నయమవుతుంది



హ్యులెట్స్ మిక్చర్

కబురంపితే మేమంతా తినేసి వచ్చేవాళ్ళం. లేదా కూడా తెచ్చుకుని ఇక్కడ తినేవాళ్ళం." భూషణంగారు భగభగ మండి పోతున్నారు.

"మీరు చాలా తొందరపడి మాట్లాడు తున్నారు." రామమూర్తికి కళ్ళు ఎరుపెక్కాయి.

"తొందర పడింది ఇప్పుడు కాదు. ఈ సంబంధం విషయంలో ముందు నుంచీ మేము తొందర పడ్డా మేమో ననిపిస్తుంది."

"చూడండి, బావగారూ! ఆడపిల్లని కన్న పాపానికి గాను నన్నేమైనా అనండి. పడతాను. అంతేగాని అనవసరంగా మిత్రుణ్ణి అనడానికి మీకు గాని, మీ తరపు వారికి గాని అధికారం లేదు. పార్టీల్లోనూ, పెళ్ళిళ్ళలోనూ మిగిలిపోయినవి మనం పారేస్తుంటే పేదలకు పంచిపెడుతున్నాడండీ వాడు. మనం కబుర్లు చెపుతూ కూర్చుంటే, వాడు కార్యరూపంలో చూపిస్తున్నాడు.

"నువ్వూరుకోరా, రాముా— ఉద్రేకపడకు" అని రామమూర్తిని శాంతింప జేసి, "నన్ను క్షమించండి భూషణం గారూ! సంతమ్మ గుడి దగ్గర ఉన్న వాళ్ళకి అన్నం పాకెట్లు పంపిపెట్టి, ఇక్కడ కూడా ఆ దురదృష్ట వంతులు ఉన్నారు కదా—వీడికే క్షమ దేనికని అన్నం, కూరలు ఇక్కడకు పట్టు కొచ్చా!" న్నాడు.

"ఏమిటి! సంతమ్మ గుడి దగ్గర కూడా విడిచార దరిద్రపు గొట్టు వెధవలు. ఇంతకీ పెళ్ళి క్కడ ఏర్పాటు చేస్తున్నారు?" ఆత్రంగా అడిగాడు భూషణం.

"క్షమించండి, బావగారూ! మనం మొదట నిర్ణయించుకుంది సంతమ్మ గుళ్ళో పెళ్ళి చేద్దా మని. కాని గుడి లోపల బయట ఇళ్ళు కాలిపోయిన వాళ్ళు తలదాచుకున్నారు. వాళ్ళని బయటకు పొమ్మనడం భావ్యం కాదు. సోని, ఇక్కడే ఈ పందిట్లో..."

కోతి తొక్కిన తాటుల లేచాడు వైకుంఠం "ఏమిటండీ, మీ రంటుంది? వెనకటికి మీలాటి వా కెవడో తాడ చాలటం లేదండీ అంటే, నుయ్యి పూడదాం లెండి అన్నాడట— మీ కంటె మీకు ఈ వెధవ జనం ఎక్కువై పోయారటండీ? మనిషి కాప్కేల్స్! మెడట్టుకొని గెంటితే అడిగే దిక్కు లేదు."

"భూషణం బావా! ఏమి టలా క్రోటాడులా విలువిపోయావ్? ఆడ పెళ్ళి వారు వాళ్ళిష్టం వచ్చి నట్లు ఏర్పాట్లు చేసేసుకుంటున్నారు."

"చూసు న్నానోయ్—వీళ్ళ భూషణంతో కయ్యా నికి దిగేనో, వియ్యానికి దిగేనో అర్థం కావడం లేదు. చుట్టూ ఉన్న ఇళ్ళంటుకున్నాయని ఇంట్లో పెళ్ళి అరికి ఆపేసుకునేలా ఉన్నారు పిచ్చి వాళ్ళు!

అయినా, వైకుంఠం. నువ్వేన్నిచెప్పు. ప్రతివ డూ ప్రజల కోసమే చచ్చిపోతున్నాడు. అందుకే మన ప్రజ లిలా తగలబడిపోతున్నారు."

"మీ కసలు మాట్లాడటమే రాదు. తప్పుకోండి, వాన్నా" అని తండ్రిని తప్పించుకుని, "నువ్వూరుకో" అని మేనమామను నోర మూయమని ముందుకు వచ్చింది పావిత్రమ్మ. అతి కష్టం మీద అందర్నీ తప్పించుకుంటూ. ఆవిడ పెళ్ళికొడుకు అక్కగారని చెబితే నమ్మ రెవరూ. పెళ్ళికొడుకు గాలి వేస్తే ఎగిరి పోతాడట. ఈవిడ మరీ గున్న ఏనుగులా ఉంటుంది.

"ఏమండోయ్, వియ్యాలవారూ! మీకు తెల్సో, తెలియదో—మా వూర్లో పుంతలో వెలిసిన 'పుంతమ్మ', మీ వూర్లో సంతలో వెలిసిన 'సంతమ్మ' అక్కా, చెల్లెళ్ళు. మా అమ్మ ఎప్పుడో ఈ వూరొచ్చి సంతమ్మకు మొక్కుకుంటే ముగ్గు రమ్మాయిల తరవాత మా తమ్ముడుపుట్టాడు. అప్పుడే మా అమ్మ అనుకుందట, సంతమ్మ గుళ్ళోనే పెళ్ళి చేయాలని. ఇప్పుడు నే చెపుతున్నా వినండి. పెళ్ళంటూ జరిగితే అక్కడే జరుగుతుంది. అలగా జనాన్ని గుడిలోంచి బయటకు నెట్టండి.

అవును, నాకు తెలియ కడుగుతాను. మీ ఇంటికి మేము అడుక్కోడానికి వచ్చేమనుకున్నారా?

మగపెళ్ళి వారికంటే ముందు కుళ్ళుకంపువెధవల్ని కూర్చోబెటే వాళ్ళు తినగా మిగిలిన ఎంగిలి మెతుకులు మా మొహాన్ని పారేస్తారా? అది కూడా ఎక్క డెక్కడో అడుక్కొచ్చింది? అయిన వాళ్ళకు ఆకు ల్లోనూ, కాని వాళ్ళకు కంచాల్లోనూ పెడతారా?" సంతమ్మ — పుంతమ్మ భక్తురాలు ప్రాసకం ప్రానింది.

"పొరపాటు పడుతున్నావు, తల్లీ. అక్కడక్కడా అడుక్కొచ్చింది మీకు పెట్టడానికి కాదమ్మా. అదిగో— ఉన్నవన్నీ పోగొట్టుకుని, కట్టుబట్టలతో మిగిలిపోయారే వాళ్ళకోసం. మీ కోసం మళ్ళీ ప్రత్యే కంగా వంటలవుతున్నాయమ్మా." మాస్టారు కలి గించుకున్నారు.

"చూడమ్మా! మీరు రావడానికి లేటవుతుం దేమోనని వీళ్ళని కూర్చోబెట్టాను. విస్తళ్ళముందు కూర్చున్న వాళ్ళని లేపటం భావ్యం కాదు. కొంచెం ఓపిక పట్టండి. వాళ్ళు లేచిన వెంటనే మీకు వడ్డన జరిపించేస్తాను."

"మళ్ళీ అదే గోల—చెప్పేవాళ్ళకు చాదస్తమైతే వినేవాళ్ళకు ఉండొద్దా వివేకం అన్నారు పెద్దలు. ప్రీతి లేని కూడు పిండాకూడండి. నడవండి, బావా, నువ్వు తింటే తిను, మీ వియ్యంకుడు పెట్టే వెరైటీ వంటకాలు. వండుకుంటే ఒక కూరాను, అడుక్కుంటే ఆరు కూరలూను.మనిషి సంబంధం— విడిదికి వెళ్ళి పెళ్ళికొడుకును కూడా బయల్దేర మనండి. లేవండ్రా" అని కొంతమంది భక్తుల్ని లేపదీశాడు వైకుంఠం.

మునలయ్య తాత ఆకులో పెట్టిన భోజనం కెలుకుతున్నాడు—కంగారుగా లేచాడు.

"బాబూ! ఎళ్ళిపోకండి బాబూ! ఎల్లమాకండి— మా క్కా డక్కర్లేదు. మేమే ఎళ్ళిపోతాం. మాలా టోళ్ళ గురించి ఈ పెళ్ళి ఆగిపోడాన్కి ఈల్లేదు. మూరితిబాబుని, మాష్టార్ని ఈ పందిట్లో అల్లరి పెట్టమాకండి. 'ఏడుమా కూర్చుంటే బుగ్గయి పోయిన గుడిసెలు మళ్ళీ రావురా' అని, నాలుగు మెతుకులు కొరకుమని బలవంతంగా లాక్కొ చ్చారు ఈ పున్నాత్ములు—మాకు తెల్చు, బాబూ— మా ఎదవ దరిద్రం ఈ ఒక్క పూటతో ఎలాగా తీరేది కాదు.

ఇపుడైతే మా గుడిసెలు తగలడ్డాయి కాని, ఎపుడో మా బతుకులు తగలబడిపోనాయ్! మా లాటి ఎధవలు పందిరి కింద కూడు తినడానికే కాదు, కూకోడానికే తగం. దేనికైనా పెట్టి పుట్టాలి. ఈ మురదనట్టపోళ్ళ గురించి మీరు పోట్లాడుకోకండి. నే నెళ్ళి సంతమ్మ గుళ్ళో ఉన్నోళ్ళని కూడా ఖాళీ సేయి చేత్తాను. అలా మాతాత్రేంద్రా! లేవండెహె—మేం ఎళ్ళిపోతున్నాం, బాబూ. మీ రెల్ల మాకండి" అని వైకుంఠం కాళ్ళ మీద పడ్డాడు మునలయ్య. పైలపడిపోతాయేమోనని కాళ్ళు వెనక్కి లాక్కున్నాడు వైకుంఠం.

"తప్పు, తాతా. లే! ఈ మహానుభావుల కాళ్ళ మీద పడి బతిమలాడి నాకు పెళ్ళి చేయొద్దు. భోజనాల దగ్గర్నుంచి ఎవ్వరూ లేవద్దు.

ఏమండీ, పెళ్ళి వారూ. నాకు మూడు ముళ్ళు వేయడానికి ఇళ్ళు కాలి గుడిలో తలదాచుకున్నవాళ్ళని వెళ్ళగొట్టమంటారా?

అసలు ఇళ్ళు కాలిపోయిన పేటలో పెళ్ళి పీట వేసినందుకు తిట్టుకుండా, పెళ్ళి చేసుకొమ్మని వాళ్ళమీద బతిమలాడుతున్నారంటే, అది వాళ్ళ మంచితనానికి నిదర్శనమండీ!

పొట్టకోసం పట్టెడు మెతుకులు దొరక్కుంటే, పెట్టి పుట్టలేదని సరిపెట్టు కుంటున్న అమాయకు లండీ వాళ్ళు.

మా మాస్టారు పేద ప్రజల కోసం చేస్తున్నది అర్థం చేసుకోవాలంటే మీరు కొన్నివేల జన్మ లెత్తాలి. అప లాయన పేరెత్తడానికే అరులు కారు మీరు!

సంతమ్మ 'సంతు'తో నా కసలు పెళ్ళే వద్దు. మర్యాదగా వెళ్ళిపొండి. వెళ్ళిపొమ్మంటు మీక్కాదూ! రుద్రకాళిలా తాండవమాడింది పెళ్ళికూతురు కవిత!

"అసలు పెళ్ళిరోజునే ఇన్ని ఇళ్ళు తగలబెట్టింది. పెళ్ళయితే ఇంకెన్నిఇళ్ళు తగలబెడుతుందో! హద్దుల్లో ఉంటే ఆడది కాని, హద్దు దాటితే గాడిదన్నారు ఇంకేందు కలా నిలబడిపోయారు? రండి. ఇక్కడంతా ఆడపెత్తనం" అని కళ్ళెర్రచేసి రెక్క పట్టు కుని తండ్రిని లాక్కెళ్ళింది పావిత్రమ్మ. వెనకనే వెళ్ళిపోయాయి దెబ్బతిన్న బెబ్బులులు!

మునలయ్య తాతను తీసుకొచ్చి విస్తరి ముందు కూర్చోబెట్టి మంచినీళ్ళు పట్టించింది కవిత!

అందర్నీ పేరు పేరున పలకరిస్తూ, అడిగిన దల్లా తనే స్వయంగా వడ్డించింది.

"నువ్వూ, నేనూ చేయలేంది వయసులో చిన్న దైనా కవిత చేయగలిగింది..," తేలికగా నిట్టూర్చాడు రామమూర్తి.

"ఎంతైనా నా శిష్యురాలురా!" అని ఉబ్బి పోయారు మాస్టారు! ✱